ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, మార్చి 2, 2026 పేజీలు:8



కామారెడ్డి జిల్లాలో జోరుగా ఇసుక

అక్రమ రవాణా

- కలెక్టర్, ఎస్పీ ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తున్న అధికారులు
- నిద్రావస్థలో మైనింగ్ వ్యవస్థ
- అక్రమ ఇసుక, మొరం, మట్టి లో అధికారుల వాటా ఎంత?
- ఈ అక్రమ రవాణా వెనుక అధికారుల, ప్రజా ప్రతినిధుల హస్తం?
- రెవెన్యూ అధికారులకు ముడుతున్న భారీ ముడుపులు?
- సెలవు వస్తే అధికారుల ఫోన్లు పనిచేయవు
- ఎవరు ఫోన్ చేసినా జవాబు ఉండదు
- ఒక్క పరిమిషన్ తో 20 ట్రిప్పుల అదనంగా అక్రమ దందా
- దీంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి
- అక్రమ రవాణాదారుల వలలో అధికారులు
- అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపేది ఎన్నడు?

కామారెడ్డి (ఆర్‌సి) (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లాలో జోరు అందుకున్న ఇసుక అక్రమ రవాణా. సెలవు రోజుల్లో అక్రమార్కులకు పండగే. టోకెన్లు పెట్టి మరి రవాణా జరుగుతుంది. సెలవు వచ్చిందంటే ఇసుకైనా, మట్టి అయినా, మొరం అయినా, అక్రమార్కులకు పండగ వాతావరణం నెలకొంటుంది. దీన్ని గమనించిన స్థానికులు ఎవరైనా అధికారులకు వివరణ కోసం ఫోన్ చేస్తే సెలవు రోజులు

-మిగతా 2లో..

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన

చర్యలు తప్పవు

హోలీ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాలు

2 లో

నేడే కామ దహనం

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)

పురాణ గ్రంధాల ఆధారంగా చూడగా కామ దహనం.. పార్వతి దేవి పరమ శివుడిని వివాహం చేసుకోవడానికి సహాయంగా శివుని తపస్సును భంగ పరచమని కామ దేవుడిని అడుగుతుంది. అప్పుడు కామదేవుడు ఆ తపస్సులో ఉన్నశివుడి ఏకాగ్రతను భంగం పరచడానికి అతనిపై పూలబాణం వదులుతాడు. తన తపస్సుకు భంగం కల్గించింది ఎవరా? అని ఆ పరమశివుడు తన త్రీనేత్రం దివ్యదృష్టితో చూడగా అదికామదేవుడని గ్రహించి తన ముక్కంటిని తెరిచి కామదేవుడి శరీరాన్ని భస్మం చేస్తాడు.

కామదేవుని భార్య రతిదేవి..!

పరమ శివుడికి వద్దకెళ్లి వేడుకోగా తిరిగి కామ దేవుడిని బతికిస్తాడు.

-మిగతా 2లో..

కామారెడ్డి జిల్లాలో జోరుగా ఇసుక

అక్రమ రవాణా

కావడంతో ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, ఫిర్యాదుదారుల గోప్యతను బహిర్గతం చేయడం పరిపాటుగా మారింది. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్, ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలను సైతం క్షేత్రస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు,మాఫియాకు ఇష్టారాజ్యంగా జిల్లా మారింది. అధికారికంగా ఒక్క టోకెన్ ఇస్తే దానిపైన లెక్కలేనన్ని ట్రిప్పులు ఇష్టా రాజ్యంగా చేరవేస్తున్నారు. క్షేత్రస్థాయిలో లీకు వీరులు ఉండడంతో, అధికారులకు ఫిర్యాదు చేయాలంటేనే ప్రజలు జంతువుతున్నారు. సరే అక్రమ ఇసుక రవాణా జరిగిన ఘటనలు తమ దృష్టికి తీసుకురావాలని ఎంతటి వారనైనా వదిలిపెట్టబోమంటూ, కేసులు నమోదు చేసి బండి ఫీజులు చేస్తామని అధికారులు చెప్తున్నారు కానీ, అమలు కావట్లేదు అని సామాన్యుడు ఆవేదన. ఈ కథనంతోనైనా అధికారుల్లో చలనం కలిగి ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతారా లేదా? వేచి చూడాలి.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)
హోలీ పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య హెచ్చరించారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌ల ప్రజలకు పోలీస్ అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. పోలీస్ నివేదికల ప్రకారం, కొంతమంది వ్యక్తులు హోలీ పేరుతో రహదారులు మరియు బహిరంగ ప్రదేశాలలో ఇతరులకు ఇష్టపడని విధంగా రంగులు లేదా రంగు నీటిని చల్లడం, వాహనాలపై రంగులు పూయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందింది. ఇలాంటి చర్యలు ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని అధికారులు తెలిపారు.
పోలీసుల కీలక ఆదేశాలు ఇవీ:
వీధులు మరియు బహిరంగ ప్రదేశాలలో గుంపులుగా ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలతో తిరగడం నిషేధం.
ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు లేదా వాహనాలపై బలవంతంగా రంగులు లేదా రంగు నీటిని చల్లడం పూర్తిగా నిషేధం.
ఈ నేపథ్యంలో, పి. సాయి చైతన్య, నిజామాబాద్ పోలీస్ కమిషనర్, నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం సెక్షన్ 22(1) లోని క్లాజ్ (డి) ప్రకారం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై అదే చట్టంలోని సెక్షన్ 76 కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
అదనంగా, ఈ ఉత్తర్వులను అతిక్రమించినవారిపై సెక్షన్ 223 బీఎన్ఎస్ మరియు ఇతర వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కూడా కేసులు నమోదు చేసి శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు.
ఈ ఆదేశాలు మార్చి 2, 2026 సాయంత్రం 6 గంటల నుండి మార్చి 5, 2026 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు కట్టుదిట్టమైన అమలు చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.
పండుగను ఆనందంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలిగించే చర్యలకు పాల్పడకూడదని పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

నేడే కామ దహనం

శివుడు కామాన్ని దహించిన సంఘటనకు ప్రతీకగా కామదహనం చేయడమనే ఆచారం నేటికి కొనసాగుతు వస్తుంది. సహేతుకంగా గమనిస్తే మనిషిలోని కోరికలను దహింపజేసుకుని మానసిక ఆరోగ్యాన్ని,పెంపోందించుకోవాలనేదే ఈ పండగలోని అంతరార్థం.రంగులు చల్లుకోవడంలో ఆంతర్యం.

హిరణ్య కశపుడి చెల్లెలు అయినా హోలిక..!
రాక్షసి చనిపోవడం వల్ల ఆమె బాధలనుంచి విముక్తి అయినందుకు సంతోషంగా రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు హోలిక మహోత్సవాన్ని ఆనాడు రఘు మహారాజు రాజ్యంలోని ప్రజలు జరుపుకున్నారు. ఆహోలిక మహోత్సవం నాటినుంచి నేటివరకు కొనసాగిస్తు ప్రజలు ఒకరిపై మరోకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య హోలీ సంబురాలను జరుపుకుంటున్నారు.

కాముడుని పరమేశ్వరుడు భస్మీపటలం..!
అంతర్లీనంగా మానవజాతికి ఒక సందేశం కనబడుతుంది. కాముడు ప్రతీ మనిషిలోను అదృష్య రూపంలో అంతట వ్యాపించి ఉంటాడు. ప్రతి మనిషిలో అంతర్లీనంగా దాగి ఉన్న అరిష్టవర్గాలైన రాగ, ద్వేష, కామ, క్రోధ, మోహ, మాయ మొదలగు గుణాలను ప్రజ్వరిల్లకుండా అను నిత్యం అదుపు చేసుకుని మనస్సుని అధీనంలో పెట్టుకోవాలని సందేశం కనబడుతుంది. మనిషిలో కోరికలు గుర్రంలా స్వారీ చేస్తే మనిషి భ్రష్టు పట్టి పోతాడు.మనిషిలోని రజో,తామస గుణాలను పారదోలి, సాత్విక గుణంతో జీవిస్తే మనిషి జన్మకు సార్థకత లభిస్తుంది.భౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్థం. మన భారతీయ హిందూ సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిథి, నక్షత్ర రోజులలో తెలుగు నెలల ఆధారంగా వేడుక జరుపుకోవడం జరుగుతుంది.
ప్రతి సంవత్సరం ఇది పునారావృతం అవుతుంది. ఒక ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజు

నేడు ఎందుకు జరుపు కోవాలి..!
జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హోలీ పండగ అనేది ఎప్పుడు,ఏలా జరుపుకోవాలి అనే విషయంలో ధర్మసింధు,నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు, అందుకే కాముని పున్నమి అనే పేరు వచ్చింది. ఈ పండగను యావత్ భారత దేశ ప్రజలు అన్ని ప్రాంతలవారు ఆనందంగా జరుపుకుంటారు.
పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు.కార్తీకంలో దీపారాధనకు, మాఘ మాసంలో పుణ్యస్నానాలకు ఎంతో విశిష్టత ఉంది. ఇక, విష్ణువుకు ప్రీతికరమైన

ఫాల్గుణంలోశ్రీమన్నారాయణను ఆరాధించే వారికి
సకల సంపదలు కలుగుతాయి సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు.మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు

కామదహనం మన్మథుడి బొమ్మను గడ్డితో..!
శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు, అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది.
కారణాలు ఏవైనా రంగుల పండుగ హోలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా స్నేహితులు, బంధువులతో ఎంతో ఆనందరంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారు.

యువకుడు అదృశ్యం... ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి

నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)
జక్రాన్ పల్లి మండలం కొలిపాక గ్రామానికి చెందిన యువకుడు అనుమానాస్పదంగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
పోలీసుల వివరాల ప్రకారం, కొలిపాక గ్రామానికి చెందిన అల్లకొండ ఆదిత్య (24), తండ్రి పెద్ద బోజెందర్, ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఆర్మూర్‌కు మందులు తీసుకురావడానికి తన కేటీఎం బైక్ (నం. టీఎస్ 12 ఈ ఎన్ 0641) పై బయలుదేరి వెళ్లాడు. ఆరోగ్యం బాగాలేక గల్ఫ్ దేశం నుండి పది రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆర్మూర్‌కు వెళ్లిన ఆదిత్య తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.
ఈ విషయమై మార్చి 1న ఆయన బాబాయి అల్లకొండ చిన్న బోజెందర్ జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.
ఆదిత్య ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

సహజ రంగులతో హోలీ జరుపుకుందాం -- ఆరోగ్యమే మహాభాగ్యం

నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)
రంగుల పండుగగా ప్రసిద్ధిగాంచిన హోలీ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చెడు మీద మంచి విజయం సాధించిన రోజుగా భావిస్తూ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుని స్నేహభావాన్ని పంచుకుంటారు.
పురాణాల ప్రకారం భక్త ప్రహ్లాదుని రక్షణ, హోలిక దహనం వంటి సంఘటనలకు గుర్తుగా హోలీ పండుగను నిర్వహిస్తారు. ఈ పండుగ మనసులోని ద్వేషాలు, విభేదాలను దహనం చేసి ప్రేమ, ఐక్యతను పెంపొందించాలనే సందేశాన్ని ఇస్తుంది.
అయితే ఇటీవలి కాలంలో రసాయనిక పదార్థాలతో తయారైన కృత్రిమ రంగులు విస్తృతంగా వినియోగంలోకి వచ్చాయి. ఇవి చర్మానికి, కళ్లకు, జుట్టుకు హానికరం కావడంతో పాటు అలర్జీలు, చర్మవ్యాధులు, శ్వాసకోశ సమస్యలు కలిగించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఈ రసాయనిక రంగుల వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడే అవకాశం ఉంది.
అందుకే హోలీ పండుగను ఆరోగ్యకరంగా జరుపుకోవాలంటే సహజసిద్ధమైన రంగులను ఉపయోగించాలి. పసుపు, కుంకుమ, బీట్‌రూట్ రసం, గులాబీ రేకులు, మెంతి, పూల పొడులు వంటి సహజ పదార్థాలతో తయారైన రంగులు శరీరానికి హాని కలిగించవు. ఇంట్లోనే సులభంగా ఈ సహజ రంగులను తయారు చేసుకోవచ్చు.
పండుగ ఉత్సాహం పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, వారి అనుమతితోనే రంగులు పూయడం మంచిది. నీటిని వృథా చేయకుండా, పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత.
హోలీ పండుగ ఆనందం, ఐక్యత, స్నేహానికి ప్రతీక. రసాయనిక రంగులను దూరంగా ఉంచి సహజ రంగులతో హోలీ జరుపుకుంటే ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా పర్యావరణాన్నీ సంరక్షించినవారమవుతాం.
"సహజ రంగులతో సంతోషంగా హోలీ జరుపుకుందాం... ఆరోగ్యంగా ఉండండి" అని వైద్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.

ఆడబిడ్డలను కళ్యాణ లక్ష్మి ద్వారా అనునిత్యం ఆదుకుంటాం

-కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్

బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ మార్చ్ (ప్రజా జ్యోతి)

బరంగ్ఏడ్గి గ్రామంలోని ఆడబిడ్డలను అనునిత్యం కల్యాణలక్ష్మి పథకం ద్వారా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ బీర్కూర్ మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో గ్రామానికి చెందిన మేత్రి హన్మవ్వ, రాచకొండ లక్ష్మి, కోటగిరి నాగవ్వ, ముగ్గురు లబ్ధిదారులకు ఆదివారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ల ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు, నాయకులు కాదేపురం గంగన్న, కుమ్మరి గంగారాం,

మేత్రి నాగు గొండ, కోరె హావగిర్ రావు, చైనాపురం వీరప్ప, బోయి లాలయ్య, వడ్ల నాగయ్య, హట్కురి దశరథ్, చాకలి సురేష్, హెక్కారి అశోక్, ఇందూర్ గజేందర్, క్యాదని లింగప్ప, కోటగిరి సాయిలు, బోయి చిన్న సాయిలు, నల్లి భాగయ్య, వడ్ల నారాయణ, నల్లి గంగారాం, మనప్ప గారి నాగప్ప, గైని రాములు తదితరులు పాల్గొన్నారు.

25 వసంతాల వేడుకలు

-- మాందాపూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-- చదువులమ్మ ఒడిలో ఒదిగిన ఆనాటి రోజులను గుర్తు చేసుకుంటూ

-- బిజీ లైఫ్ లో స్నేహితుల కోసం ఒక రోజు

-- అన్నీ మరిచి మళ్ళీ పిల్లలుగా మారిన నాటి విద్యార్థులు

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 1 భిక్కనూరు (ప్రజా జ్యోతి)

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో గల ఇంద్రప్రస్థా వెంచర్ 25 వసంతాల అపూర్వ కలయికకు వేదికగా మారింది. బిబిపేట్ మండల్ మాందాపూర్ 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ వేడుక తో మళ్ళీ వారు విద్యార్థులుగా మారి అల్లరి చేసి ఆడి పాడారు. ఆనాటి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ, గురువుల విద్యా బోధనలను తలుచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితంలో వారు ఎదుర్కొంటున్న సవాలను, ప్రతి సవాలను

గురించి స్నేహితులతో పంచుకుంటూ, ఎంత పని ఒత్తిడిలో ఉన్న స్నేహితులతో గడపడం అనేది ఒక మధుర జ్ఞాపకం అని వారి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంకన్న గారి గంగాధర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గజ్వేల్ విజయ్ కుమార్, సంతోష్ కుమార్, ఉదయ్ భాస్కర్, సంతోష్ కుమార్, స్రవంతి, రజిత, గంగమణి, ధనలక్ష్మి, చిన్న ధనలక్ష్మి పాల్గొన్నారు.

వేల్పుగొండ గ్రామంలో ప్రమాదం ఆస్పత్రిలోనే ఎఫ్ఐఆర్ నమోదు

కామారెడ్డి ప్రతినిధి మార్చి 01. (ప్రజాజ్యోతి)

పాల్వంచ మండలం శనివారం వేల్పుగొండ గ్రామానికి చెందిన మొగుళ్ళ చిన్న బాలరాజు (58) తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై బయలుదేరిన సమయంలో, సమీపంలో నిర్లక్ష్యంగా తాళం చెవి ఉంచి నిలిపిన ట్రాక్టర్‌ను ఒక చిన్న బాలుడు స్టార్ట్ చేయడంతో ట్రాక్టర్ వెనుకకు కదిలి ఆయనపైకి వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలరాజు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2:30 గంటలకు మృతి చెందారు.సమాచారం అందుకున్న మాచారెడ్డి ఎస్సై ఆస్పత్రికి చేరుకుని, మృతుని భార్య నుండి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రజలకు అండగా నిలుస్తున్న పోలీస్ శాఖ

బాధలో ఉన్న సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం చాలా మందికి కష్టసాధ్యం అవుతుంది. అలాంటి సందర్భాల్లో పోలీసులు స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించడం, అక్కడికక్కడే కేసు నమోదు చేయడం వల్ల బాధితులకు తక్షణ న్యాయం ప్రారంభమైన భావన కలుగుతోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు అసహాయ స్థితిలో ఉన్నవారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా మారింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అమలవుతున్న ఈ విధానం ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోంది. "బాధితుడు ఎక్కడ ఉన్నా... పోలీస్ సహాయం అక్కడికే చేరాలి" అనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్నారు.

మాదిగ అమరులకు నివాళులు

కామారెడ్డి (ఆర్ సి)మార్చ్ 1 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి మున్సిపల్ ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,1994 లో ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో అమరులైన మాదిగ జాతి బిడ్డలకు మార్చి 1 న అమరవీరుల దినోత్సవం గా ప్రకటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వారి మరణాలను మరోసారి గుర్తు చేసుకుని దిగ్భ్రాంతి గురి చేస్తూ, వారి ఆశయాలను అనుకరిస్తామని, వారి త్యాగాలను వృధా కానీయమని రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు వెంకట్ రాములు పేర్కొన్నారు. అలాగే వారి మరణం మాదిగ బిడ్డలకు పునర్జన్మ లాంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, యాదగిరి, భూపతి, సాయిలు, శైలజ, రేణుక, వాసు తదితరులు పాల్గొన్నారు.

హైందవ సేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 1

బీబీపేట మండలం లో గల తుజాల్ పూర్ గ్రామంలో ఆదివారం రోజున హైందవ సేన యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద చలివేంద్రంను తుజాల్ పూర్ గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. వేసవి కాలంలో ప్రయాణికులకు త్రాగు నీరు సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి కవితా శ్రీనివాస్, వివిధ వార్డు సభ్యులు పూర్వ ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు హైందవ సేన సభ్యులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరంలో రక్తదాతలకు అభినందనలు తెలిపిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్

బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, మార్చి 1 (ప్రజా జ్యోతి):

బీర్కూరు మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుండి యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేసి సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని, అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అందించడంలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామాల నుండి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సమాజంలో మరింత మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సభ్యులు, వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

చిరుత దాడిలో లేగదూడ మృతి

గాంధారి, మార్చ్ 1 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని రామ్ లక్ష్మణ్‌పల్లి శివారులో శనివారం రాత్రి చిరుత దాడిలో ఆవు లేగదూడ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రైతు తన పంట పొలంలో లేగదూడను కట్టేసి రోజువారీలా ఇంటికి వెళ్లగా రాత్రి సమయంలో చిరుత దాడి చేసినట్లు గుర్తించారు.ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన గాంధారి అటవీశాఖ అధికారులు వెటర్నరీ వైద్యుడితో పాటు సిబ్బందిని తీసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం రైతుకు తగిన పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీ ఖాన్, బీట్ ఆఫీసర్ మౌనిక, రామ్ లక్ష్మణ్‌పల్లి సర్పంచ్ అనిల్, అటవీశాఖ సిబ్బంది, బాధిత రైతు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

బాన్సువాడ ఆర్ సి మార్చ్ 1(ప్రజా జ్యోతి)

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణం, బాన్సువాడ గ్రామీణ మండలం, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాలకు చెందిన మొత్తం 178 మంది లబ్ధిదారులకు రూ.1,78,20,648/-విలువైన చెక్కులు అందజేశారు. మండలాల వారీగా చూస్తే బాన్సువాడ గ్రామీణ మండలానికి చెందిన 54 మందికి రూ.54,06,264/-, బాన్సువాడ పట్టణానికి చెందిన 30 మందికి రూ.30,03,480/-, నసురుల్లాబాద్ మండలానికి చెందిన 74 మందికి రూ.74,08,584/-, బీర్కూర్ మండలానికి చెందిన 20 మందికి రూ.20,02,320/- చొప్పున సహాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డల వివాహాల కోసం ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఈ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సిల్వర్ జూబ్లీ వేడుకలు

కామారెడ్డి ప్రతినిధి మార్చి 01. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000 -2002 లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఉన్నతమైనదని,స్నేహితులు ఒకరికొకరు సహకరించుకొని ముందుకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు సహకరించడానికి ముందుకు వచ్చిన వసీం, నాగరాజు లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఇన్ని రోజుల తర్వాత స్నేహితులు అందరూ ఒకే దగ్గర కలవడం మర్చిపోని అనుభూతులను కలిగించమని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్,డాక్టర్ బాలు,రేవేల్లి శ్రీనివాస్,మాడూరి శ్రీనివాస్,ఆనంద్,నవీన్,శ్రీకాంత్ సాయిలు,పులి సుధాకర్,జానకి రామ్,సుధ,భవాని,సుమలత లతో పాటు మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.

లింబూర్ గ్రామంలో దోమలభయం

డోంగ్లి మండలం 01 మార్చ్ (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.దోమల స్వైర విహారం ఎక్కువైందని దోమల బెడద పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. రాత్రి అయితే చాలు జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి.జనం నానా అవస్థలు పడుతున్నా,అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు,చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. కాలనిల్లోని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. పట్టణంలోని. లింబూర్ గ్రామంలో దోమల భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు. ప్రజలు వారి నివాసాల్లో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దోమలు వాటిని ఆవాసంగా చేసుకొని, ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో దోమలు విజృంభిస్తుండడంతో డ్రైనేజీల వద్ద పిచికారీ, ఫాగింగ్ చేసి, దోమలను అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లింబూర్ ప్రజలు కోరుతున్నారు.

వినూత్న ఆలోచనతో మెరిసిన దీక్షిత, ప్రణతి

నిజాంసాగర్ ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట టీజీఎంఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు దీక్షిత, ప్రణతి ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రోబోటిక్స్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచి ట్రోఫీ సాధించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థుల మధ్య పోటీ వాతావరణంలో తమ వినూత్న రోబోటిక్స్ ప్రాజెక్ట్‌ను సమర్థంగా ప్రదర్శించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు.విద్యార్థినిలు రూపొందించిన ప్రాజెక్ట్‌లో సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత, సామాజిక ప్రయోజనం స్పష్టంగా ప్రతిఫలించాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ వివరణను ధైర్యంగా, స్పష్టంగా వివరించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. వారి ప్రదర్శనకు ప్రశంసలతో పాటు ట్రోఫీ అందజేయడం జరిగింది.ఈ విజయంతో అచ్చంపేట టీజీఎంఎస్ పాఠశాలకు మాత్రమే కాకుండా మండలానికి కూడా గర్వకారణమైంది. విద్యార్థినిలకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయురాలు చందన కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థినిలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.సైన్స్ మరియు సాంకేతిక రంగాల్లో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా రాణించగలరని ఈ విజయం మరోసారి నిరూపించింది

అల్లాపూర్‌లో మొరం రోడ్డు మరమ్మతులు

-ప్రజల ఇబ్బందులకు పరిష్కారం
- సర్పంచ్ ఆధ్వర్యంలో పనులు పూర్తి

పిట్లం, మార్చ్ 01 (ప్రజాజ్యోతి)

పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో మొరం రోడ్డు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామ సర్పంచ్ విజయ పోచయ్య దృష్టికి వచ్చింది. రోడ్డు గుంతలు పడటం, వర్షాకాలంలో బురద ఏర్పడటం వల్ల గ్రామస్తులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలియజేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని నిర్ణయించిన సర్పంచ్ విజయ పోచయ్య ఆధ్వర్యంలో ఈరోజు మొరం రోడ్డును సమతలీకరణ చేసి మరమ్మతులు చేపట్టారు. పనులు వేగంగా పూర్తి చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగేందర్ రెడ్డి, 6వ వార్డ్ సభ్యుడు గైని రాములు, మల్లేశం, సాయిరాం, పిరయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేస్తామని సర్పంచ్ తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

ఆర్మీ జవాన్‌గా ఎంపికైన జైపాల్‌కు ఘన సన్మానం

గాంధారి, మార్చ్ 1 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని నేరల్ తాండ గ్రామ పంచాయతీలో ఆదివారం గర్వించదగిన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన బస్సి నర్సింగ్ కుమారుడు బస్సి జైపాల్ భారత ఆర్మీ జవాన్‌గా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని గ్రామ పెద్దలు తెలిపారు.దేశ సేవకు సిద్ధమైన జైపాల్ ఎంపికపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి బస్సి నర్సింగ్ సాల్వతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, ఆర్మీ రమేష్, రాథోడ్ సుభాష్, బస్సి జీవన్ సింగ్, ధనరాజ్, వసంత్ రావు తదితర ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు.దేశ సేవలో జైపాల్ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వాలీబాల్ క్రీడాకారులకు ఘనంగా సన్మానం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 1

బీబీపేట మండలం లోని తుజాల్ పూర్ గ్రామంలో సీఎం కప్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన తుజాల్ పూర్ గ్రామానికి చెందిన సుంకరి విష్ణు ను మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయికి వెళ్లిన సంజయ్, నవదీప్, తేజ, నీరజలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. యువత గ్రామీణ ప్రాంత స్థాయి నుండి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎదగాలని వారు క్రీడాకారులను ప్రోత్సహించారు.

దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

కామారెడ్డి రూరల్ మార్చి 1 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో దోమల మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక సిబ్బందితో గ్రామంలోని ప్రతి వీధి, కాలనీ, చెత్త కూడళ్లు, కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, పాడుబడ్డ స్థలాలు తదితర ప్రాంతాల్లో సమగ్రంగా మందు పిచికారీ చేయించారు.ఇటీవలి వాతావరణ మార్పుల నేపథ్యంలో దోమల పెరుగుదలతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రధాన లక్ష్యంగా పంచాయతీ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, కాలువలు మూసుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది క్రమం తప్పకుండా ఫాగింగ్, బ్లీచింగ్ పొడి చల్లడం, చెత్త తొలగింపు వంటి చర్యలు కొనసాగిస్తారని తెలిపారు.ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు కూడా పంచాయతీ చర్యలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు మల్లీ మనివ్వ, షేక్ అజిత్, లోకోటి

మోహన్‌రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాధనీ నవీన్, చేటుకూరి ప్రణీత్, కారోబార్ కొప్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పంచాయతీ చర్యలను అభినందించారు.గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఇస్రోజీవాడిని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని దోమల రహితంగా మార్చడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

- ఎల్లవేళల అందుబాటులో ఉంటాం
పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం
- కామారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము

కామారెడ్డి ప్రతినిధి మార్చి 01. (ప్రజాజ్యోతి)

ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడంలోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడంలో సంతోషం ఉందన్నారు. నిజామాబాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముదిరాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చయన్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయిన తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ

వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపం తో వ్యక్తి మృతి

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండలం రెడ్డిపల్లి గ్రామంలోని చాకలి శంకర్(42) కులం చాకలి,కుటుంబ జీవితం సరిగ్గా లేక మరియు వ్యక్తిగత కారణాలతో మనస్తాపం చెంది తన ఇంటి ముందు గల రేకుల షెడ్డులో గల దూలానికి ఉరి వేసుకొని చనిపోయినాడు ఇట్టి విషయంపై మృతుని తల్లి గంగవ్వ ఫిర్యాదివ్వగా కేసు నమోదు చేసి శవ పంచనామా చేసి మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించడం జరిగింది.అని స్థానిక ఎస్సై పి. రాజశేఖర్ తెలిపారు.

ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలిపై సర్పంచ్ మరియు పాలకవర్గం బెదిరింపులా?

- జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించిన వార్డు సభ్యురాలు.

కామారెడ్డి ప్రతినిధి మార్చి 01. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఇటీవల ఎన్నికైన మహిళా వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై బెదిరింపులు, అవమానకర అసభ్యకరమైన మాటల ప్రవర్తన జరిగిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.తేదీ 23-02-2026 సాయంత్రం గ్రామ పరిధిలో జరిగిన ఘటనలో సర్పంచ్ నర్సింహా రెడ్డి మరియు తన అనుచరులు తనపై దురుసుగా, అసభ్యమైన పదజాలము బూతులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రవర్తించారని ప్రత్యూష ఆరోపించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత గౌరవం దెబ్బతిందని, ఎన్నికైన ప్రజా ప్రతినిధిగా విధులు నిర్వర్తించడంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆమె తెలిపారు.
ఈ విషయమై కామారెడ్డి జిల్లా ఎస్పీ కి లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. తనను ఓర్వలేక ఇలా మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారు. మరియు ప్రజా ప్రతినిధిగా తనకు రాజ్యాంగ పరిరక్షణలు ఉన్నాయని పేర్కొంటూ, ఈ ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ (ఎన్సిఎస్సి) ను ఆశ్రయించినట్లు తెలిపారు. ఆమె ఫిర్యాదు నమోదు కాగా, సంబంధిత అధికారుల నుండి నివేదికలు కోరే అవకాశముందని సమాచారం.
గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండటంపై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు స్పందించి పారదర్శక విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గాంధారి లో సంప్రదాయ పద్ధతిలో ఘనంగా బంజార హోలీ లేంగీ ప్రోగ్రాం

వెంకటాపూర్ శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ మహోత్సవ జాతర క్యాలెండర్ ఆవిష్కరణ

గాంధారి, మార్చ్ 1 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని సేవాలాల్ చౌరస్తా కేంద్రంలో ఆదివారం బంజారా నాయకుల ఆధ్వర్యంలో లేంగీ ప్రోగ్రాం సంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహోత్సవ జాతర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. లేంగి ఫోగ్రామ్ బంజారా రాష్ట్ర సీనియర్ నాయకులు బద్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గాంధారి మండలం వెంకటాపూర్ తండా భాయాఘడ్ మందిరం శ్రీ సేవాలాల్, శ్రీ భవాని మాత మహోత్సవ జాతర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహోత్సవాన్ని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. జాతర రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దేవతలను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక - - సంజీవ్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్, మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్, బాగ్య నాయక్, గణేష్ గొల్లాడి, ప్రేమ్, సక్రం నాయక్, డీలర్ రాథోడ్ హేమ్ సింగ్, రాథోడ్ నెహ్రూ, బాధవత్ సురేందర్, మహేష్ నేనావత్, రవీందర్ గుజ్జుల్, శంకర్ (మడుగు తండా), బాధవత్ దశరథ్, బాధవత్ రాము తదితర యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ దొంగల అరెస్ట్

- పోలీస్ ఆపరేషన్ సక్సెస్
- త్వరగా కేసు చేదించిన పోలీసులు
- ఇద్దరిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)

ఆపరేషన్ కవచ్‌లో భాగంగా ట్రాక్టర్ దొంగతనం కేసును తొరగ ఛేదన చేసిన పోలీసులుసుమారు రూ. 5 లక్షల విలువైన ట్రాక్టర్ స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్ట్కామారెడ్డి పోలీసుల 'ఆపరేషన్ కవచ్' సక్సెస్ యజమానికి ట్రాక్టర్ దొంగిలించిన విషయం తెలియక ముందే రికవరీ

అప్రమత్తంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది.నేరస్థులకు భయం, ప్రజలకు భరోసాఆపరేషన్ కవచ్‌లో భాగంగా వాహన తనిఖీల్లో ట్రాక్టర్ స్వాధీనం గాంధారి ఎస్సై ఆంజనేయులు,కు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందన తెలిపారు. కేసు వివరాలు వెల్లడించిన కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ రామన్‌కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అమలు చేస్తున్న ఆపరేషన్ కవచ్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ దొంగతనాలు, అక్రమ రవాణా మరియు ఇతర నేరాలను సమర్థవంతంగా అరికడుతున్నారు. 01.03.2026 ఉదయం సుమారు 06:00 గంటల సమయంలో సదాశివనగర్ మండలం, పద్మజీవాడి ఎక్స్ రోడ్ వద్ద ఆపరేషన్ కవచ్‌లో భాగంగా గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు మరియు సిబ్బంది పి. వెంకటరములు, డి. హరిలాల్, అహ్మద్ షరీఫ్, కె. రాములు లు విధులు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా ట్రాక్టర్‌ను నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను విచారించగా, వారు పోసానిపేట గ్రామంలో దొంగతనం చేసి తీసుకెళ్తున్నట్లు గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

నిందితుల వివరాలు,గంధ్ర స్వామి (35) పోసానిపేట గ్రామం,రామారెడ్డి మండలం గతంలో జిల్లాలో 7 దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు గుర్తింపు.రెండవ వ్యక్తివడ్ల విజయ్ కుమార్ (28) జువ్వాడి గ్రామం, గాంధారి మండలం గతంలో జిల్లాలో 1 దొంగతనం కేసు కలదు

విచారణలో భాగంగా, తేదీ 28.02.2026 నాడు గంధ్ర స్వామి మరియు వడ్ల విజయ్ కుమార్ ఇద్దరు కామారెడ్డిలో కలుసుకున్నారు. గతంలో వీరిద్దరూ దొంగతనాలకు పాల్పడి జైలులో ఉన్న సమయంలో పరిచయం ఏర్పడి స్నేహితులయ్యారు. ఈ నేపథ్యంలో మళ్లీ కలుసుకుని దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఎక్కడ దొంగతనం చేయాలనే విషయంపై ఆలోచించి, పోసానిపేట గ్రామానికి చెందిన బండి పెంటయ్య తన ట్రాక్టర్‌ను తరచుగా వ్యవసాయ భూమిలోని షెడ్డు వద్ద ఉంచుతాడని తెలుసుకొని, దానిని దొంగతనం చేయాలని పథకం రచించారు.పథకం ప్రకారం,తేదీ 01.03.2026 తెల్లవారుజామున సుమారు 04:00 గంటల సమయంలో పోసానిపేట గ్రామ శివారులోని బండి పెంటయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో ఉన్న రేకుల షెడ్డు తాళం పగులగొట్టి, అందులో ఉంచిన మహీంద్రా-475 డిఐ, ఎరుపు రంగు ట్రాక్టర్ నెంబర్ ఏపీ-25-ఏఆర్-0626 ను దొంగతనం చేసి, బాన్స్‌వాడలో అమ్మే ఉద్దేశ్యంతో తీసుకెళ్తున్నారని పోలీసుల విచారణలో తెలిసింది.యజమానికి తెలియక ముందే ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం.ఈ ఘటనలో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ట్రాక్టర్ దొంగతనం జరిగిన విషయం ట్రాక్టర్ యజమాని బండి పెంటయ్య కి తెలియకముందే, ఆపరేషన్ కవచ్‌లో భాగంగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వాహన తనిఖీల్లో ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం యజమాని ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఇది పోలీసుల అప్రమత్తతకు నిదర్శనం.

నిందితుల వద్ద నుండి

రూ.5,00,000/- విలువైన మహీంద్రా ట్రాక్టర్,ఒక రెడ్మీ స్మార్ట్ ఫోన్,ఒక కీప్యాడ్ మొబైల్ ఫోన్, దొంగతనం చేసిన వారి నుండి రికవరీ చేశారు.

జిల్లాలో నేరాలను అరికట్టడంలో భాగంగా ఆపరేషన్ కవచ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఇట్టి దొంగతనం కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు,పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభినందించినట్లు కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ రామన్ తెలిపారు. ఇట్టి కేసులో రామారెడ్డి ఎస్ఐ పి. రాజశేఖర్ సహకరించినందుకు గాను ఉన్నతాధికారులు అభినందించారు

హోలీ లేంగి గిరిజన సాంస్కృతిక సంబరాల్లో పాల్గొన్న సీపీఎం నేతలు



గాంధారి, మార్చ్ 1 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలో ఆదివారం ప్రతి ఏటా నిర్వహించే హోలీ లేంగి గిరిజన సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించరు . ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు ప్రకాష్ నాయక్‌తో పాటు అనేక మంది గిరిజన సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మోతిరాం నాయక్ మాట్లాడుతూ హోలీ లేంగి ప్రోగ్రామ్‌ను విజయవంతం చేసిన గిరిజన సోదర సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. గిరిజన సమాజం ఐక్యతతో కలిసి మెలసి ఉండేందుకు సుమారు 500 సంవత్సరాల క్రితమే తండాలు, గూడాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు.అనాదిగా సేవాలాల్ మహారాజ్ కృషితో గిరిజనుల్లో ఐక్యతా భావం పెంపొందించేందుకు హోలీ లేంగి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గాంధారి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వినోద్ నాయక్, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, జడ్పీటీసీ శంకర్ నాయక్, వివిధ గ్రామాల తాండాల సర్పంచులు మరియు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

బీబీపేటలో కామ దహనం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 1

బీబీపేట మండల కేంద్రంలో గల గ్రామ బురుజు వద్ద సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి ఆధ్వర్యంలో గ్రామ పురోహితుడు శ్యాంసుందర్ శర్మ చేతులమీదుగా గ్రామ ప్రజల సమక్షంలో కామ దహన వేడుకలు జరిపించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి, పుర ప్రముఖులు గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కామారెడ్డి నియోజకవర్గంలో నూతన సర్పంచ్‌లు, తండా నాయక్‌లు, గుడి పూజారులకు సన్మాన సభ

గోర్ శిక్వాడీ -- గోర్ సేనా ఆధ్వర్యంలో సామాజిక ఐక్యతకు నాంది

కామారెడ్డి రూరల్ మార్చి 1 ప్రజా జ్యోతి

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతి సర్పంచ్‌లు, తండా నాయక్‌లు, గుడి పూజారులను సన్మానిస్తూ గోర్ శిక్వాడీ, గోర్ సేనా సంయుక్త ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన సభ సామాజిక ఐక్యత, నాయకత్వ బాధ్యతలు, గ్రామాభివృద్ధి దిశగా ముందడుగు వేయాలనే సంకల్పంతో జరిగింది.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గోర్ శిక్వాడీ పూజారి దళ్ నాయక్ మాలోత్ శివరాం జాదవ్ మరియు జిల్లా నాయక్ అనిల్ రాథోడ్, లైన్ మెన్ ఆధ్వర్యంలో సమగ్రంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గోర్ శిక్వాడీ అధ్యక్షులు (నాయక్) అజిమిరా రాములు నాయక్ హాజరై నూతన సర్పంచ్‌లు, తండా నాయక్‌లు, గుడి పూజారులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అజిమిరా రాములు నాయక్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. తండాల అభివృద్ధి, గిరిజన సమాజ హక్కుల పరిరక్షణ, దేవాలయాల ఆధ్యాత్మిక పరిరక్షణలో నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలన్నారు.

కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ రాజు నాయక్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి వర్గం సమాన అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర నాయక్ హజు మాట్లాడుతూ యువతను చైతన్యపరచడం, విద్యపై దృష్టి సారించడం అవసరమన్నారు. మీడియా వింగ్ గుగులోత్ రవిలాల్, పోలీస్ ప్రకాష్ నాయక్ కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.మాలోత్ శివరాం జాదవ్ మాట్లాడుతూ, గోర్ శిక్వాడీ సంస్థ సమాజ సేవకే అంకితమై ఉందని తెలిపారు. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోర్ సేనా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవి సింగ్, శ్రీను నాయక్, రవీందర్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, తండా నాయక్‌లు, గుడి పూజారులు, గ్రామ ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సన్మాన కార్యక్రమం ద్వారా నూతన నాయకుల్లో సేవా తపన పెంపొందించి, సమాజ ఐక్యతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సభ నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఐక్యంగా ముందుకు సాగితేనే గిరిజన సమాజం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

గ్రహణం సందర్భంగా స్వామి వారి ఆలయం మూసివేత

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలం, ఇసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం, మార్చి 3, 2026 న సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఈనెల 3న ఉదయం పూజలు మరియు స్వామికి నైవేద్యాలు సమర్పించిన తర్వాత ఆలయం మూసివేయబడుతుంది. తదుపరి శుద్ధి ఆచారాల తర్వాత, మార్చి 4,న ఉదయం భక్తుల కోసం ఆలయం తిరిగి తెరవబడుతుంది. తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనమిస్తారు. అని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, తెలిపారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టి యు తెలంగాణ లక్ష్యం

ఉపాధ్యాయులే నా ఆశ, నా శ్వాస..... పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి.

కామారెడ్డి రూరల్ మార్చి 1 ప్రజా జ్యోతి

ఈరోజు కామారెడ్డి లో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర, జిల్లా బాధ్యులతో సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో ప్రసంగించిన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా పండితులకు, పిఈటిలకు, ఎస్జీటీలకు, స్కూల్ అసిస్టెంట్స్ కి పదోన్నతులు కల్పించడంలో పి ఆర్ టి యు తెలంగాణ కీలక పాత్ర పోషించిందని, రాబోయే రోజుల్లో కూడా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ సమస్యలు అన్ని పరిష్కరించడానికి ముందుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

1. సిపిఎస్ విధానం రద్దు పరిచి ఓ పి ఎస్ పునరుద్ధరించడం, 2003 డీఎస్సీ వారికి జీవో 57/4,57/5 అమలు పరచడం.
2. ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధించడం
3. ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు నిర్వహించడానికి కృషి చేయడం.
4. కేజీబీవీ లో పనిచేస్తున్న పిజిసిఆర్టి లకు, సిఆర్టి లకు మరియు ఎస్ఎస్ఎ లో పని అందరికీ "మినిమం టైం స్కేలు" ఇప్పించడం మరియు హెల్త్ కార్డులు ఇప్పించడానికి కృషి చేయడం.
5. మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న మరియు గురుకులాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించడం.
6. ఎయిడెడ్ స్కూల్స్ ని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయడం.

కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం వారి హక్కుల సాధనలో కామారెడ్డి జిల్లా శాఖ క్రియాశీల పాత్ర పోషిస్తుందని, పదో తరగతి మూల్యాంకన కేంద్రం కామారెడ్డి జిల్లాకు కేటాయించడానికి పట్టు పట్టి సాధించారని జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు,ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం ను అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకునూరి మురళి సారథ్యంలోని విద్యా కమిషన్ ఉపాధ్యాయులకు వేతనాలు తగ్గించాలని చెప్పడం అవివేకమని, విద్యకు కేటాయించే నిధులు ఖర్చుగా చూడకూడదని పెట్టుబడిగా చూడాలి అని, ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొందే విద్యార్థులు దేశానికి ఉత్తమ పౌరులుగా, అధికారులుగా నాయకులుగా ఎదుగుతారు అది పెట్టుబడికి ఫలితం గా మారుతుంది అని చెప్పారు.

ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రత్నాకర్ రావు, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులు శ్రీ ఓంప్రకాష్ , రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఆనంద్, వెంకట్, మారుతి తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ వీరులకు ఘన నివాళులు

- అమరవీరుల త్యాగాలు వృథా కావు
- ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు
- మాదిగలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది
- అమరవీరుల ఆశయ సాధనే వారికి నిజమైన నివాళి

మెండోరా: మార్చ్ /01 (ప్రజా జ్యోతి):

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ మెండోరా మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. మాదిగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, సామాజిక నాయకులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మెండోరా మండల అధ్యక్షుడు మాకూరి మహేష్ (మాదిగ) మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది మాదిగల న్యాయమైన హక్కు అని, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ పోరాటం సామాజిక సమానత్వం కోసం జరుగుతోందన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా ఉద్యమం మరింత బలపడిందని పేర్కొన్నారు.

వర్గీకరణ అమలు చేయడం ద్వారా ఎస్సీ వర్గాల్లో వెనుకబడిన మాదిగలకు సముచిత అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వాలు ఇక ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న యువత "ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి", "మాదిగలకు సామాజిక న్యాయం కావాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం అమం ˘వీరుల స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

మాదిగ సంఘం డిమాండ్లు

- ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి.
- వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక న్యాయం కల్పించాలి.
- మాదిగల సామాజిక, విద్యా, ఉపాధి అవకాశాలు పెంచాలి.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుంటి నిశాంత్ (మాదిగ), గ్రామ కమిటీ అధ్యక్షుడు గుంటి సాయన్న (మాదిగ), ఉపాధ్యక్షుడు తెడ్డు శ్రీనివాస్ (మాదిగ), సదానంద్, నడిపి రాజ గంగారం, సాయిరాం, సృజన్ ,తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో ఘనంగా పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు....

నాగిరెడ్డిపేట్,మార్చి1(ప్రజాజ్యోతి):

బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనీ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల దాహార్తిని తీరుస్తూ మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నటువంటి అపర భగీరథుడు పైడి ఎల్లారెడ్డి అని కొనియాడారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను తీరుస్తూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తాపత్రయపడుతున్నటువంటి వ్యక్తి అలాగే దేశం మరియు ధర్మం పట్ల కార్యసిద్ధుడై హిందూ దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి మహనీయుడు అభినవ శ్రీమంతుడు పైడి ఎల్లారెడ్డి అని అన్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు,బిజెపి నాయకురాలు కొండా మీరతాయి,సీనియర్ నాయకులు బోయినీ బాలయ్య,మండల ప్రధాన కార్యదర్శిలు కిషన్,భాస్కర్ నాయకులు సిద్ధిరాములు, గణేష్, రాజు, బూత్ అధ్యక్షులు రాములు, నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బంజారాల హోలీ పండుగ సంబరాలు.

ధర్పల్లి :01/మార్చ్ (ప్రజా జ్యోతి)

బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో బంజారాలు ఎక్కడ ఉన్న ఏ ప్రాంతంలో ఉన్న జగదాంబ మాత ఆశీస్సులతో సుఖసంపదలు కలిగి ఉంటారని బంజారాల జాతీయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోతిలాల్ నాయక్ అన్నారు.

జిల్లా స్థాయి బంజారాల హోలీ లెంగా సంబరాల వేడుకలను ప్రారంభించి వేడుకలలో పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ని అన్ని గిరిజన గ్రామాల నుండి బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని హోలీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు . ప్రత్యేక పూజలు భోగ్ బండార్, యజ్ఞం నిర్వహించారు. .శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో బంజారా జాతి ప్రపంచంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని, అన్ని రంగుల కలయికతో ఆనందంగా ఉన్నా ఈ వేసవికాలం ఆరంభంలో ఆకులని రాలిపోయి ఎండిపోయి ఎర్రని మోదుగ పూలు వికసించినట్టు బంజారా జాతి వికసించి ఎక్కడున్నా ఆ ప్రాంతం అష్ట ఐశ్వర్యాలతో సౌభాగ్యంతో కళకళలాడుతుందని అన్నారు. సమాజంలో బంజారా లు తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని, ఉన్నత చదువులు ఉన్నత ఉద్యోగాలు చేయాలని కోరారు. బంజారా జాతి వికసించడం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో శాంతి మార్గాలలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ గోడ ప్రతుల విడుదల

ధర్పల్లి :మార్చ్ 01/ (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ జిల్లా ప్రియదర్శిని కాలనీలో శ్రీ జగదాంబ, సేవాలాల్ ఇందర్ ఘాడ్ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మార్చ్ ఆరో తేదీ 2026 నుండి 8 మార్చ్ 2026 ఆదివారం వరకు జరుగునని డాక్టర్ మోతిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాబు సింగ్ మహారాజ్ పౌర పీఠాధిపతి, మహంతి జితేంద్ర మహరాజ్ వస్తున్నారని నిజామాబాద్ జిల్లాలో ఉన్న బంజారా సోదర,సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బంజారా ల అధ్యక్షుడు మంగ్యా నాయక్, ఇరవై నాలుగు తండాల బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒకరు మృతి

ఇందల్వాయి,(ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 1



ఇందల్వాయి మండల పరిధిలోని దేవి తండా గ్రామ శివారులో ఎన్‌హెచ్--44 జాతీయ రహదారిపై చంద్రయాన్‌పల్లి గ్రామానికి చెందిన చెవుల చిన్నయ్య (50) వ్యవసాయ పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుండి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కావడంతో క్షాతగాత్రున్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జి సందీప్ తెలిపారు.సి. మృతుని భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్.ఐ జి సందీప్ తెలిపారు.

అనాథ యువకుడికి గ్రామస్తులే తల్లిదండ్రులు

– పాకాలలో హృదయాన్ని కదిలించిన వివాహ వేడుక

నిజామాబాద్ రూరల్: మార్చి 1 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని మారుమూల గ్రామమైన పాకాలలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. చిన్ననాటి నుంచే అనాథగా మారిన ఉల్లెందుల రజనీకాంత్‌కు గ్రామ పెద్దలే తల్లిదండ్రులుగా నిలిచి ఘనంగా వివాహం జరిపించడం హృదయాలను కదిలించింది.
గ్రామానికి చెందిన బంకట్లాల్ రాజేష్, చంద్రయ్య, తిరుపతి సురేష్ తదితరులు "మేమున్నాం నీకు" అంటూ రజనీకాంత్‌కు అండగా నిలిచి పెళ్లి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల్లా వ్యవహరించి నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బంజర సేవా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1998లో ప్రజల కోసం పనిచేస్తూ పీపుల్స్ వార్ పార్టీలో ఉన్న సమయంలో ఉల్లెందుల దేవయ్య ఎన్కౌంటర్లో మరణించారని తెలిపారు. ఆయన మరణానికి మూడు సంవత్సరాలకే భార్య కూడా కన్నుమూయడంతో వారి కుమారుడు రజనీకాంత్ చిన్న వయసులోనే అనాథ అయ్యాడన్నారు. అప్పటి నుండి గ్రామస్తులే అతనికి ఆధారంగా నిలిచి చదువు, జీవనావసరాల్లో సహకరించారని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని ఈ రోజు ఒక ఇంటివాడిగా మారడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. రజనీకాంత్ వివాహం జరిపించడం ద్వారా పాకాల గ్రామం సామూహిక బాధ్యతను చాటిచెప్పిందని అభినందించారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "గ్రామం అంటే ఒక కుటుంబం. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటం మన బాధ్యత" అని తెలిపారు. గ్రామస్తుల ఐక్యతతో జరిగిన ఈ వివాహ వేడుక పాకాలలో సంతోష వాతావరణాన్ని నెలకొల్పింది.
మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని చాటి చెప్పిన ఈ ఘటనకు స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

'మన ఇసుక వాహనం'పై జీపీఓలతో తహసీల్దార్ సమావేశం

నిజామాబాద్ రూరల్: మార్చి, 1 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలంలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు సిరికొండ తహసీల్దార్ ఆర్. రవీందర్ రావు తెలిపారు. "మన ఇసుక వాహనం" అంశంపై శనివారం సాయంత్రం జీపీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరూ ఇసుక తీయరాదని మండల ప్రజలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధానం ప్రకారం మాత్రమే ఇసుకను పొందాలని సూచించారు.
ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు ఒక్క ట్రాక్టర్ ఇసుకకు రూ.600 యాప్ ద్వారా చెల్లించాలన్నారు. ఇతరులు ఇళ్లు కట్టుకునే సందర్భంలో ఒక్క ట్రాక్టర్‌కు రూ.1175 యాప్‌లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలోనే చెల్లింపులు చేయాలని సూచించారు.
ప్రభుత్వ అనుమతితో మండలంలో చిన్న వాల్గోట్, పెద్ద వాల్గోట్, తాళ్ల రామడ్గు ప్రాంతాల్లో ఇసుక పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇసుక అవసరమైతే సంబంధిత గ్రామ పంచాయితీ కార్యదర్శులను లేదా జీపీఓలను సంప్రదించాలని కోరారు.
ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు. మండలంలో పారదర్శకంగా ఇసుక పంపిణీ జరిగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గురుకులలో బాలిక వేధింపు కేసులో నిందితుడు అరెస్ట్

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మెండోర పోలీసులు

మెండోరా, మార్చి 01 (ప్రజా జ్యోతి):

మెండోరా మండలంలోని పోచంపాడు గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినిని లైంగికంగా వేధించిన ఘటనలో నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు మెండోర పోలీస్ స్టేషన్ ఎస్సై సుహాసిని తెలిపారు. జక్రన్పల్లి మండలానికి చెందిన నెహ్రూ ఔట్సోర్సింగ్ ఎలక్ట్రిషన్ గా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ విద్యార్థినిని లైంగికంగా వేధించినట్లు బాధితురాలి ఫిర్యాదు అందిన నేపథ్యంలో పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం నిందితుడు నెహ్రూను అరెస్టు చేసి జైలుకు రిమాండ్ పంపినట్లుగా ఎస్సై వెల్లడించారు. విద్యార్థినుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

మండల కార్యవర్గం ఎన్నిక

కమ్మర్ పల్లి మర్చి 1,ప్రజా జ్యోతి.

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ కమ్మర్ పల్లి మండల కార్యవర్గం ఎన్నుకున్నారు. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని ఇలాగైతే ఎలా పనిచేస్తారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మూడు నెలల బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి అశోక్ మాట్లాడుతూ ప్రధానంతరం మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడిగా రామాంజనేయులు,కార్య ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, కోశాధికారిగా పోషణ, ఉపాధ్యక్షుడిగా మౌలానా స్వామి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కమ్మర్ పల్లి లో నిర్వహించరు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు.

కమ్మర్ పల్లి మర్చి 1,ప్రజా జ్యోతి

లయన్స్ క్లబ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో హాస కొత్తూరు లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఊరి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఇందులో మోతి బిందు ఉన్న 22 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కు గురువారం రోజున చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లుక్క గంగాధర్,మాట్లాడుతూ గ్రామంలోని పేదలకు ఉచిత కంటి పరీక్షలు మరియు అవసరమున్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించా చేయించాలని ఉద్దేశంతో ఈరోజు హాస కొత్తూరు లొ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది మునుముందు కూడా మండలంలోని అన్ని గ్రామాలలొ ఈ ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ముందుంటుందని తెలిపారు ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకొని అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది సెక్రెటరీ నలిమెల రేవతి గంగారెడ్డి, ట్రెజరర్ తెడ్డు రమేష్, జోన్ చైర్మన్ చేరుకు పృథ్వీరాజ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం

కమ్మర్ పల్లి మార్చి 1 ప్రజా జ్యోతి

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నేటి నుంచి జరుగుతున్నట్లు ఎంపీ ఓ సదాశివ్ తెలిపారు.
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులు హాజరుకాగా,గ్రామపంచాయతీ కార్యదర్శులు శిక్షణ కార్యక్రమం నిర్వహణలో సమన్వయం చేశారు. శిక్షణ సజావుగా,విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీఓ తెలిపారు.
కార్యక్రమం ముగిసే వరకు భోజనం,టీ, బిస్కెట్లు తదితర సదుపాయాలు కల్పించాల్సిందిగా కార్యదర్శులకు సూచించారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులు తమ విధులు,బాధ్యతలపై అవగాహన పెంపొందించుకొని గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని ఎంపీఓ తెలిపారు.

ఇసుక మాఫిదారులు దాడి చేశారు

ఇసుక మాఫియా దారులపై ఫిర్యాదు

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

బోధన్ మండలం కండ్గావ్ గ్రామ శివారులో ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకున్నందుకు తనమీద కిరణ్ పాటిల్ దాడి చేశారని శుభం పాటిల్ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తనపై దాడి జరిగిన సమయంలో టి ఎస్ ఎం డి సి,,రూరల్ పోలీసులు ఉన్నట్లు తెలిపారు. తాను గ్రామ సర్పంచ్ కుమారుడునని చెప్పిన వినకుండా మీ అమ్మ వచ్చి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి నువ్వెలా అడ్డుకుంటావని దాడి చేశారని తెలిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.